## ముఖ్యమంత్రిని కలిసిన పీయూ వీసీ

- లా, ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న వీసీ, చిత్రంలో ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్ విద్యావి భాగం, అక్టోబర్ 27: పాలమూరు యూనివర్సిటీలో ఇంజి నీరింగ్, లా కళా శాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంతో సీఎం రేవంత్‌రెడ్డిని పీయూ వైస్‌చాన్స్‌లర్ శ్రీనివాస్ ఆదివారం హైదరాబాదులో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పీయూ సర్వతోముఖాభివృద్ధికి హామీ ఇచ్చినట్లు వీసీ తెలిపారు. కార్యక్రమాల్లో మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా కేంద్రంలోని మధురానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మహబూ బ్‌నగర్ ఫస్ట్‌లో భాగంగా నవరత్నాలు కార్యక్రమంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ప్రభుత్వ కళా శాలల్లో చదివే 200మంది పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా నీట్, ఇంజి నీరింగ్ ఎంట్రెన్స్‌కు ఉచిత శిక్షణా తరగ తులను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహ బూబ్‌నగర్‌ను ఎడ్యు కేషనల్ హబ్‌గా అభివృద్ధి పర్చేందుకు అన్ని విధాలా సహకరిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బాలానగర్‌ను మున్సిపాలిటీగా చేయాలి

బాలానగర్, అక్టోబరు 27: మహబూ బ్‌నగర్ జిల్లా ముఖద్వారమైన బాలానగర్‌ను గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలి టీగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి సుముఖంగా ఉన్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ద్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ రహదారిపై ఉండే బాలానగర్ తోపాటు, చుట్టుపక్కల గ్రామాల్లో మౌలిక సదుపా యాలు కల్పించేందుకు అవకాశాలు ఏర్పడ తాయని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు. మండలంలోని నందారం, గౌతా పూల్, గుండేడు, పెద్దాయపల్లిని అనుసంధానం చేస్తూ బాలానగర్‌ను మున్సిపాలిటీగా మార్చాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. కాగా బాలానగర్‌ను మున్సిపాలి టీగా మార్చడం దాదాపు ఖరా రైనట్లే నని, ఆదివారం సాయంత్రానికి అధికారికంగా ప్రకటిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. బాలానగర్‌ను మున్సిపాలి టీగా ప్రక టి ంచడంపై మండల నాయకులు వెంక ట్‌రెడ్డి, శంర్‌నాయక్, శంకర్, నర్సింహారెడ్డి, హరిసింగ్, సత్యనారాయణరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మె ల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, అక్టోబర్ 27 : గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర చికిత్స విధానమే సీపీఆర్ అని కలెక్టర్ సిక్తాపట్నాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో లైఫ్ సేవర్ అసో సియేషన్ ఢిల్లీ వైద్య నిపుణుల బృందంతో ఆదివారం సీపీఆర్ శిక్షణా కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజ రై ఆమె మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ఉండే అధికారులు, పోలీస్ ఉద్యోగులు సీపీఆర్‌పై శిక్షణ తీసుకొని ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఈ ప్రక్రియ ద్వారా వారి ప్రాణాలు కాపాడాలన్నారు. అనంతరం ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో దవాఖానకు వెళ్లేలోపు గుండె సమస్య ఉన్న, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సీపీఆర్ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. సీపీఆర్ పద్ధతిని ప్రతిఒక్కరూ నేర్చుకొని పక్కవారికి నేర్పించాలన్నారు. అనంతరం ఢిల్లీ వైద్య బృందం సీపీఆర్ చేసే విధానాన్ని చూపించారు. కార్య క్రమంలో డీఎం హెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, ఆర్‌ఐ నర్సింహ, ఎస్సై వెంక టేశ్వర్లు, ఢిల్లీ వైద్య బృందం రాకేశ్, అనిల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీలో మహబూబ్‌నగర్ విజయం

క్రికెట్ ట్రోఫీని అందుకుంటున్న మహబూబ్‌నగర్ జట్టు

మహ బూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 27: హెచ్‌సీఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో నిర్వ హిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-23 క్రికెట్ టోర్నీలో మహ బూబ్‌నగర్ జట్టు విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మహ బూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జట్ల మధ్య జరిగిన పోటీలో మహ బూ బ్‌నగర్ జట్టు 203 పరు గుల తేడాతో నాగర్‌క ర్నూల్‌పై విజయం సాధించింది.

**203 పరుగులతో..**

ఉమ్మడి జిల్లాస్థాయి అండర్-23 క్రికెట్ టోర్నీలో ఆదివారం మొదట బ్యాటింగ్ చేసిన మహబూబ్‌నగర్ జట్టు 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 308 పరుగులు చేసింది. జట్టులో అబ్దల్ రఫి 95 పరు గులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నాగర్‌కర్నూల్ జట్టు 24.4 ఓవర్లలో 105 పరుగులు చేసి కుప్పకూలింది. మహబూబ్‌నగర్ బౌలర్లు ముక్త 3, అర్జున్, దినేష్ చెరో రెండు వికెట్లు తీసి జట్టు గెలుపునకు కృషి చేశారు.

ఉమ్మడి జిల్లాస్థాయిలో నాలుగు మ్యాచ్‌లో 246 పరు గులు చేసిన అక్షయను బెస్ట్ బ్యాట్స్‌మెన్, 8 వికెట్లు తీసిన మహ్మద్ ముఖిత్ బెస్ట్ బౌలర్‌గా ఎంపిక చేశారు. ఆల్‌రౌండర్ అబ్దల్ రఫిక్‌ను ప్రకటించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.

MBNR-NT-98842

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# హెచ్‌సీఏ అక్రమాలపై విచారణ చేప ట్టాలి

- గ్రామీణ క్రీడాకారుల కోసం టీడీసీఏ ఏర్పాటు
- టీడీసీఏ ఏర్పాటుకు బీసీసీఐ సహకరించాలి
- శాట్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న శాట్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 27: హైదరాబాద్ క్రికెట్ అసో సియేషన్‌లో అక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి విచారణ జరిపించాలని తెలంగాణ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఫౌండర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లీ పుల్ వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హెచ్‌సీఏ నిర్వ హిస్తున్న టోర్నీలో హైదరాబాద్ క్రీడాకారులు, పలుకుబడి ఉన్నవారికి మాత్రమే క్రీడల్లో స్థానం ఉందన్న ఆరోపణలు ప్రతిరోజూ ప్రతికల్లో వస్తున్నాయని పలు పత్రికలను చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ, గ్రామీణ క్రీడాకారులు క్రికెట్‌ను వదులుకొనే పరిస్థితి ఉందన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే ఎజెం డాగా టీడీసీఏ తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసో సియేషన్‌ను ఆవిర్భవించామని పేర్కొన్నారు. క్రీడాకారులకు కొత్త క్రికెట్‌కు వేదికగా నిలుస్తుందన్నారు. కులం, వర్గం, డబ్బు, రాజకీయ జెండాల ప్రస్తానం లేకుండానే ప్రతి భాభం తును గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. ప్రతిభావం తును ఐపీఎ ల్‌లో అడించే స్థాయికి తీసుకుపోవడమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. హెచ్‌సీఏ చరిత్రలో హైదరాబాద్ మినహా మిగాతా ఏ జిల్లాలో కూడా అండర్-20 మ్యాచ్‌లు ఆడ లేదని, ఓన్లీ పేఅండ్‌ప్లే రీతిలో మాత్రమే క్రికెట్ కొనసా గుతుందని విమర్శించారు. టీడీసీఏ, హెచ్‌సీఏకు ఎలాంటి సంబంధం లేదని, హెచ్‌సీఏ నిధులు సభ్యత్వం ఆశించడంలేదని తెలిపారు. హెచ్‌సీఏను నిలదీస్తుంటే 9 జిల్లాల సెక్రటరీలు మ్యాచ్ నిర్వ హిం చడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో టీడీసీఏ ఏర్పాటుకు సన్నహాలు చేస్తుంటే కేంద్రం నిక్కత్ జరి నాకు భవిష్యత్ ఇస్తామన్నందుకే వెనకడుగు వేశామని గుర్తు చేశారు. హెచ్‌సీ ఏలో క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయం చూడలేకపోతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజ్యాంగం ప్రకారం బీసీసీఐ కొత్త అసో సియేషన్ నియమించే హక్కు ఉందని దానికి అను గుణంగా టీడీసీఏ అనుమతులు ఇవ్వాలని కోరారు. మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో స్వయం ప్రతిపత్తి సంఘాలు ఉన్నాయని గుర్తుచేశారు. అందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించామని, త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి, తొలి సీఎం కేసీఆర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవం త్‌రెడ్డి సొంత జిల్లా కాబట్టి ఇక్కడే ప్రెస్ మీట్ పెట్టి చెపుతున్న హెచ్‌సీఏలో ఎన్నో అన్యా యాలు, అక్రమాలు జరుగుతుండడంతో గ్రామీణ క్రీడాకారులు నష్ట పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తర ఫు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. నేటి వరకు హెచ్‌సీ ఏలో అండర్-16, 19 అడ లేదో దొర్భాగ్యం మన ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాకే దక్కుతుందన్న ఆవేదన క్రీడాకారుల నుంచి వెలువడుతుందన్నారు. ఫోర్త్ సిటీలో కట్టనున్న నూతన అంతర్జాతీయ స్టేడియాన్ని సీఎం రేవంత్‌రెడ్డి టీడీసీఏకు కేటాయించి గ్రామీణ క్రికెటర్ల భవి ష్య త్తు బాటలు చూపాలని కోరారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, నవీన్‌కుమార్, శ్రీనివా స్ రెడ్డి, సంతోష్, రాంచందర్, రియాజ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



తిమ్మాయిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 27: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో ధాన్యం చేకరిం చిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. అడ్డాకుల మండలంలోని తిమ్మా యిపల్లిలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారం భించారు. అనంతరం పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అక్కడి నుంచి తిమ్మాయిపల్లి శివారులో వస్తున్న కేఎల్ఐ కాల్వలో గంగాదేవికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా అడ్డాకుల మండలంలోని వర్షె వద్దవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మకుండా ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, మద్దతు ధరతోపాటు, బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. గతంలో కేఎల్ఐ ద్వారా అడ్డాకుల, తిమ్మాపల్లికి నీళ్ల రావ డానికి కాల్వ తీయకుండా సుంకరాంపల్లి రైతులకు సెటిల్‌మెంట్ చేసి కాల్వ పనులు చేయించినందుకే నేడు నీళ్ల వస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తిమ్మాయిపల్లి నుంచి కాటవరం గ్రామానికి కూడా నీళ్ల తీసుకెళ్లేవి ధంగా నివేదికలు తయారు చేయాలని అధికారులకు అదేశించారు. వర్షే వాగుపై వంతెన నిర్మాణ పనులు నాన్యతతో చేపట్టాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని సూచించారు. పనులు వేగంగా పూర్తి చేసి కురుమూర్తి జాతర నాటికి వంతెన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, పార్టీ మండలా ధ్యక్షుడు శ్రీహరి, విజయ్‌మోన్‌రెడ్డి, దశరథరెడ్డి, శేఖర్‌రెడ్డి, మన్యంయాదవ్, భీమన్న యాదవ్, హనుమంతునాయక్, అరవింద్‌కుమార్‌రెడ్డి, శర త్‌కుమార్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఎం సుదీర్‌కుమార్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

**రోడ్డుంటేనే గ్రామాలాభివృద్ధి**

భూత్పూర్, అక్టోబర్ 27: గ్రామాలకు రోడ్లు ఉంటేనే అభివృద్ధికి నోచుకుంటాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తాటికొండ నుంచి జాతీయ రహ దారి వరకు రూ.50లక్షల ఎంఆర్ఆర్ నిధులతో చేపట్టే మరమ్మతు పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలా భివృద్ధిని దృష్టిలో పెట్టు కొని ప్రభుత్వం రోడ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. రోడ్లు ఉంటేనే రాక పోకలకు అనుకూలంగా, వ్యాపారాలకు అనువుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ లక్ష్మణ్‌గౌడ్, ఏఈ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, నర్సింహారెడ్డి, గోవర్ధన్ గౌడ్, హర్యానాయక్, నవీన్, విజయ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

నారాయణపేట రూరల్, అక్టోబర్ 27 : నారాయణపేట, కోస్గి ప్రాంతాల ప్రజలతోపాటు పరిసర గ్రామ ప్రజల సమస్యలు, సలహాల కోసం సోమవారం ఉదయం 11 నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం లావణ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ అవకా శాన్ని ప్రయా ణికులు సద్విని యోగం చేసుకొని తగిన సూచనలు,సల హాలను ఇవ్వాలని కోరారు. ప్రయా ణికులు 7382826293 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

డోకూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, అక్టోబర్ 27: మండలంలోని డోకూర్‌కు చెందిన హరిజన్ రాములు ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అదివారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు జెట్టి నర్సిం హారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, కోట్ల భాస్కర్‌రెడ్డి ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నీటిసరఫరా నిలిపివేత

జడ్చర్ల, అక్టోబర్ 27: మల్లె బోయపల్లి నీటిశుద్ధి కేంద్రానికి 40 గంటల పాటు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ అధికారి పుట్ట వెంక టేశ్వర్లు తెలిపారు. జాతీయ రహ దారి శేరిపల్లి(బి) స్టేజీపై బ్లాక్‌స్పాట్ల వద్ద రహ దారి మరమ్మతుల నేపథ్యంలో మిషన్ భగీరథ పైపులు మారుస్తున్నారని, ఈ కారణంగా సోమవారం ఉదయం 6గంటల నుంచి మంగ ళవారం రాత్రి 10గంటల వరకు నీటిశుద్ధ కేంద్రానికి నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ, దివి టిపల్లి డబుల్ బెడ్రూంకు నీటి పర ఫా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

## కార్యకర్తలకు అండగా ..

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మూసా పేట(అడ్డాకుల), అక్టోబర్ 27: బీఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని మాజీ ఎంపీపీ దయాకర్, యువజనాయకుడు శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని బలీదుపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హరిజన్ చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి బాధితుడి వైద్య ఖ్చుల కోసం రూ.5వేల ఆర్థిక సాయం పంపాడు. ఆ డబ్బులను బాధితుడి ఇంటికి ఆదివారం వెళ్లి అంద జేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గణేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నర్సింహ, ఆంజనేయులు, వెంకటేశ్, బలరాం, కోటయ్య, కురుమూర్తి, ప్రభాకర్, రాములు తదతరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఠాణాలో ఫిర్యాదు చేస్తున్న సోషల్ మీడియా విభాగం సభ్యులు

నారాయణపేట, అక్టోబర్ 27 : గాంధీభవన్‌లో బీఆర్ఎస్ సోషల్ మీడి యాపై కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బీఆర్ఎస్ మహ బూబ్‌నగర్ పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఆశ్రిపియా ఆధ్వర్యంలో పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌ను ఇష్టం వచ్చినట్లు తిట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సోషల్ మీడియా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

జడ్చర్ల, అక్టోబర్ 27: బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలు, ఎంపికలు నిర్వ హిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శారదాబాయి తెలిపారు. అండర్-14,17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించే పోటీలు, ఎంపికలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆధార్‌కార్డు, బోనఫైడ్ జిరాక్స్‌తో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థులు పదో తరగతి ఒరిజినల్ మెమోతో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9492353037 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఎట్టకేలకు వెలిగిన హైమాస్ట్ లైట్లు

భూత్పూర్, అక్టోబర్ 27: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలో జాతీయ రహదారిపై ఎల్‌అండ్‌టీ హైమాస్ట్ లైట్లు శనివారం రాత్రి వెలిగాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా.. పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న లైట్లు వెలగక దాదాపు నాలుగైదు నెలలవుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారు. ముఖ్యంగా ఆదివారం సంత కావడంతో మహిళ వ్యాపారులు, వాహన దారులు అనేక కష్టాలు పడ్డారు. ఈ విషయంపై పట్టణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసు క్లారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జీఎమ్మార్ ఎల్ అండ్ టీ, విద్యుత్ అధికారులతో మాట్లాడి లైట్లు వెలి గేందుకు కృషిచేశారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మె ల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



భూత్పూర్‌లో వెలిగిన హైమాస్ట్ లైట్లు

# పాలమూరులో క్రీడా సంబురం

- నేటినుంచి రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నీ
- పాల్గొననున్న 10జిల్లాల నుంచి 350మంది క్రీడాకారులు

మహబూ బ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 27: జిల్లా కేంద్రం రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధమైంది. స్టేడియం మైదానంలో సోమ, మంగళ, బుధవారం తెలంగాణ ఖోఖో అసో సియేషన్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల జూనియర్ బాల, బాలిక ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నారు. బాలికలకు బాల భవన్, గవర్నమెంట్ గర్ల్స్ కళా శాల, బాలురకు మాడ్రన్ హైస్కూల్, బీఎచ్ఎస్, చైతన్య స్కూల్స్‌లో బస కల్పిం చునున్నారు. స్టేడియంలో భోజన వసతి ఉంటున్నది. ఖోఖో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి విలియం ఆధ్వర్యంలో టోర్నీ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

**ఏర్పాట్లు పూర్తి**

తెలంగాణ అంతర్ జిల్లాల బాల, బాలికల 43వ జూనియర్ ఖోఖో ఛాంపియన్ షిప్‌కు స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేశాం. 10 జిల్లాల నుంచి 350మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. భోజన, వసతి కల్పిస్తున్నాం. ఖోఖో టోర్నీని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి విలియం తెలిపారు.

**పోటీలో పాల్గొనే జట్లు**

రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా ఖోఖో పోటీలో 10 జిల్లాల నుంచి మహ బూబ్‌నగర్, నిజామాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, మెదక్, వరంగల్, హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం, అదిలాబాద్ క్రీడాకారులు పాల్గొననున్నారు.

**ముగిసిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఖోఖో ఎంపికలు**

జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వ హించిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్-14 ఖోఖో పోటీల ఎంపికలు ఆదివారం ముగిశాయి. పోటీలకు 300 మంది క్రీడాకారులు పాల్గొనగా వీరిని జిల్లా జట్టుగా ఎంపిక చేసి ఉమ్మడి జిల్లా ఖోఖో పోటీలో పాల్గొంటారని ఆర్గనైజింగ్ సెక్రటరీ శార దాబాయి తెలిపారు. కార్యక్రమంలో ఆనంద్, పుష్ప, భవ్యశ్రీ తదితర వ్యాయామ ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న టోర్నీ నిర్వాహకులు

## రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 27: రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటా యించాలని పాల ముల్ రెడ్డి సేవా సమితి ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఇంద్ర సేనారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాజా బహదూర్‌రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లా డారు. గత ప్రభుత్వం ప్రకటించిన విధంగానే రెడ్డి కార్పొరేషన్‌కు చట్టబద్ధతతో కూడిన నిధులు, నూతన కార్యవర్గం ప్రక టించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొన సాగుతున్న గ్రూప్ - 1 పరీక్షలో ఈడ బ్లూఎస్ కోటాను కచ్చితంగా అమలుప రచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంజినీరింగ్, వైద్య కళా శాలలో చదువుతున్న పేద రెడ్డి విద్యార్థులకు రూ.8వేల నుంచి 30వేలవరకు అంద జేశారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, నర్సిం హారెడ్డి, ధనంజయ్‌రెడ్డి, వెంకట్రా మిరెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాలమూర్ రెడ్డి సమితి నాయకులు

## భక్తిశ్రద్ధలతో అన్నమాచార్యుల సంకీర్తనలు

పాలమూరు, అక్టోబర్ 27: జిల్లా కేంద్రంలోని తిరుమల దేవుని గట్టు వేంక టేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రముఖ గాయకుడు గద్వాల చంద్ర శేఖర్‌రావు ఆధ్వర్యంలో 56 అన్నమాచార్యుల సంకీర్తనలు కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంకీర్తన కార్యక్రమంలో పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా భక్తిశ్రద్ధలతో అన్నమాచార్యుల సంకీర్తనలతో గద్వాల చంద్రశేఖర్‌రావు స్వామి వారి భక్తులను ఆకట్టుకున్నారు